విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 15 మార్చి 2025 పేజీలు : 4 వేల : 2.00


## కొత్త రేషన్ కార్డులకోసం ఎదురు చూస్తున్న వారికి భారీ శుభవార్త




**మన వార్త** కొత్త రేషన్ కార్డులకోసం ఎదురు చూస్తున్న వారికి భారీ శుభవార్త. కొత్త కార్డుల్లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. రేషన్ కార్డుల వ్యవస్థలో మార్పులు రానున్నాయని పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రేషన్ కార్డులు ఇక రెండు రకాలుగా ఉంటాయని చెప్పారు. అయితే, రేషన్ కార్డుల పంపిణీ ఎప్పటి నుంచి ప్రారంభమవుతుందనే విషయంపైనా మంత్రి క్లారిటీ ఇచ్చారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2.8కోట్ల మంది రేషన్ కార్డుల లబ్ధిదారులుగా ఇప్పటికే ఉన్నారు. అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తుందని స్పష్టం చేశారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి బీపీఎల్ కార్డులు, ఎగువన ఉన్నవారికి ఏపీఎల్ కార్డులు ఇచ్చే ఆలోచన ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ట్రైకలర్ లో బీపీఎల్ కార్డులు, గ్రీన్ కలర్ లో ఏపీఎల్ కార్డులు పంపిణీ చేసే విషయాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు.కొత్తవారితోపాటు ఇప్పటికే కార్డులున్న వారికిసైతం స్మార్ట్ కార్డులు జారీ చేస్తామని, అయితే, కార్డుల తయారీ సంస్థ ఎంపిక కోసం టెండర్లు పిలిచామని, ఈ ప్రక్రియ నెలాఖరులోగా అయిపోతుందని, కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఏప్రిల్ మొదటి వారం నుంచి ప్రారంభం అవుతుందని భావిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. గతంలో రేషన్ కార్డులు ఉన్న వారిలో పింక్ కార్డులు ఉన్న వారికి గ్రీన్ కార్డులు, తెల్లకార్డు ఉన్న వారికి ట్రైకలర్ కార్డులు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో కొత్త, పాత రేషన్ కార్డుదారులందరికీ స్మార్ట్ కార్డుల రూపంలో కొత్త రేషన్ కార్డులను అందజేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి స్మార్ట్ రేషన్ కార్డుకు ఓ క్యూఆర్ కోడ్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్డుకు ఒకవైపు ప్రభుత్వ లోగో, కుటుంబ పెద్ద వివరాలు, హెూలోగ్రామ్, మరోవైపు కార్డుదారుడి పూర్తి చిరునామా, క్యూఆర్ కోడ్ ముద్రించనున్నారు. ఇందుకోసం పౌరసరఫరాల శాఖ టెండర్లను ఆహ్వానించింది. 25వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు టెండర్ల దాఖలుకు అవకాశం కల్పించింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి కోటి, దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారికి 20లక్షల చొప్పున మొత్తం 1.20 కోట్ల రేషన్ కార్డుల ముద్రణకు పౌరసరఫరాల శాఖ టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే.

## హైదరాబాద్ పబ్లిక్‌కు అలర్ట్

## మార్చి 18 వరకూ జర జాగ్రత్త




**మన వార్త** భాగ్యనగరంపై భానుడి ప్రతాపం మొదలైంది. మార్చి 18 వరకూ హైదరాబాద్ నగరానికి ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్?లో రానున్న నాలుగు రోజులు ఎండ మంట మండించడం ఖాయమని, ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ పైనే నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.కూకట్?పల్లి, ఖైరతాబాద్, చార్మినార్, ఎల్బీ నగర్, సికింద్రాబాద్, శేరిలింగంపల్లి ప్రాంతాలతో పాటు అన్ని సిటీ జోన్లలో ఎండలు మంట పుట్టిస్తాయని ఐఎండీ అలర్ట్ చెప్పకనే చెప్పింది.మార్చి మధ్యలోనే ఎండ సెగ పెరిగిపోతుండటం ఆందోళన కలిగించే విషయం. నిరుడు ఇదే టైమ్?తో పోలిస్తే ప్రస్తుతం ఉష్ణోగ్రతలు ఒకట్రెండు డిగ్రీల మేర ఎక్కువే రికార్డవుతున్నాయి. గతేడాది ఒకట్రెండు జిల్లాల్లోనే 40 డిగ్రీల మేర టెంపరేచర్లు నమోదైతే.. ఇప్పుడు 18 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. 3 జిల్లాలు మినహా రాష్ట్రమంతటా 39 డిగ్రీలకుపైగానే నమోదవుతున్నాయి.18 జిల్లాల్లో 41 డిగ్రీలకు టెంపరేచర్లు చేరువయ్యే అవకాశం ఉన్నట్టు తెలంగాణ డెవలప్?మెంట్?అండ్? ప్లానింగ్? సొసైటీ (టీజీడీపీఎస్?) అంచనా వేసింది. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్?, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి, జనగామ, వరంగల్?, ములుగు, హనుమకొండ, జయశంకర్? భూపాలపల్లి, కరీంనగర్?, పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్? జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యే చాన్స్? ఉన్నట్టు అంచనా వేసింది. కాగా, ఆగ్నేయ గాలుల ప్రభావంతో రాష్ట్రంలో ఎండలు పెరుగుతున్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. 3 రోజులు 3 డిగ్రీల మేర ఉష్ణోగ్రత ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## శ్రీనివాస కళ్యాణోత్సవానికి సీఎం చంద్రబాబును

## ఆహ్వానించిన టీటీడీ చైర్మన్



టీటీడీ ఆధ్వర్యంలో సీఆర్డీఏ పరిధిలోని వేంకటపాలెంలో శనివారం సాయంత్రం జరగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబుకు టీటీడీ ఛైర్మన్ బీఆర్.నాయుడు ఆహ్వాన పత్రిక అందజేశారు.ఆహ్వానించిన వారిలో టీటీడీ బోర్డు సభ్యులు, టీటీడీ ఈవో జె. శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకన్న చౌదరి కూడా ఉన్నారు. ఏపీ రాష్ట్ర హెఆర్డీ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను టీటీడీ చైర్మన్, బోర్డు సభ్యులు ఆహ్వానించారు.అంతకుముందు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎం ఎస్ రాజు, నన్నపనేని సదాశివరావు, ముని కోటేశ్వరరావు, ఆర్ ఎన్ దర్శన్, ఎం.శాంతారామ్, తమ్మిసెట్టి జానకి దేవి, సుచిత్ర ఎల్లా, ఎస్ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## హెూలీ సంబురాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్



**మన వార్త** రాష్ట్ర వ్యాప్తంగా హెూలీ సంబురాలు మొదలయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే రంగుల పండుగ పీక్స్‌కు చేరింది. జనం అంతా రోడ్లపైకి వచ్చి ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హెూలీని ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు.ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని బీజేపీ జిల్లా కార్యాలయం ఎదుట హెూలీ సంబురాల్లో పాల్గొన్నారు. ముఖ్య కార్యకర్తలు, కార్యకర్తలు అభిమానులతో కలిసి రంగుల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హెూలీ పండుగ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలు, హిందు బంధువులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో దేశ వ్యాప్తంగా హెూలీ పండుగను వైభవోపేతంగా జరుపుకుటున్నారని అన్నారు.

## సకలైశ్వర్యప్రధాయిని పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన



**యాదాద్రి భువనగిరి జిల్లా ,మార్చి 14 (మన వార్త జిల్లా ప్రతినిధి)**
యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శుక్రవారం రోజు స్వామి వారి నిత్య కైంకర్యములలో భాగంగా సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో , విశేష కుంకుమార్చన సేవను నిర్వహించడం జరిగింది.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగు తున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకుని దివ్యానుభూతిని పొందారు.శుక్రవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

### మంచిమాట

నోరు జారిన మాట, చేయి జారిన అవకాశం,
ఎగిరిపోయిన పక్షి, గడిచిపోయిన కాలం తిరిగి
లభించడం దుర్లభం.

## వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు



**వేములవాడ మార్చి 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేములవాడ పట్టణ ప్రజలకు, పరిసరాల గ్రామాల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వచ్చే సంవత్సరం హోలీ పండుగ వరకు మంత్రి పదవిలో ఉండాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు కూరగాయల కొమురయ్య, ముప్పిడి శ్రీనివాస్, పులి రాంబాబు, అన్నారం శ్రీనివాస్, కోయల్ కార్ మస్తాన్, పుల్కం రాజు, తోట రాజు, నాగుల రాము, కొలకాని రాజు, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, దాడి మల్లేశం, అంబాటి చందు, దూలం భూమేష్, కుతాడి రాజేశం, అరుణ్ తేజా చారి, కొక్కుల రాజు, కుమ్మరి శేఖర్, తదితరులు ఉన్నారు.

## గజ్వేల్‌లో ఘనంగా హోలీ సంబరాలు




**గజ్వేల్ మార్చు 14(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం గజ్వేల్ లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. గజ్వేల్ సమీకృత మార్కెట్లో ఆయన హోలీ సంబరాలు ప్రారంభించగా, పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హోలీ సంబరాలు సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతున్నట్లు స్పష్టం చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా ఈ సంబరాల్లో పాల్గొనడం ఆనవాయితీగా వస్తుండగా, గజ్వేల్ ప్రజలు, కార్యకర్తల మధ్య సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. హోలీ పండగ గజ్వేల్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, డాక్టర్ వహీద్, యాదగిరి, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, నంగునూరు సత్యనారాయణ, నక్క రేగొండ గౌడ్, రామచంద్ర చారి, నాయకులు జహీర్, రమేష్ గౌడ్, గుటుకు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జగ్గయ్య గారి శేఖర్, నేత నాగరాజు, సురేష్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా కాముడి దహనం...



**మార్చి 14 మన వార్త ప్రతినిధి** అమంగల్ సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద కట్టెలు పేర్చి కాముని ప్రతిమకు అర్చకులు వెంకటేశ్వర శర్మ ప్రత్యేక పూజలు అనంతరం వంశపార్యపర్యంగా వస్తున్న ఆచార వ్యవహారాలతో డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ గ్రామ పెద్దల సమక్షంలో పూజలు నిర్వహిస్తుండగా కాముని దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలను చూసేందుకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు మహేష్, మాజీ వార్డు సభ్యులు హెచ్ ఆర్ మహేష్, నరేందర్ రెడ్డి, గణేష్, ఎర్రోళ్ల రాఘవేందర్, గ్రామ పెద్దలు సాయి రెడ్డి, వెంకటరెడ్డి, సురేందర్ రెడ్డి, జంగారెడ్డి, శేఖర్ రెడ్డి, సత్యం, దూదేరాములు, పాండు, మూడ రవి,మహేష్, సురేష్, లాయర్ సంతోష్, దేవేందర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కలకొండ గ్రామ ప్రజలకు హోలీశుభాకాంక్షలుచింతపల్లి వెంకటయ్య గౌడ్



**మార్చి 14 మన వార్త ప్రతినిధి**
మాడుగుల మండల కేంద్రంలోని కలకొండ గ్రామంలో చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో కలకొండ యువత హోలీ సంబరాలను చాలా ఘనంగాజరుపుకోవడం జరిగింది. ఈ విధంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కలకొండ యువకులతోని హోలీ సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు. హోలీ సంబరాలను కలకొండ గ్రామ ప్రజలందరూసుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగాకలకొండ గ్రామప్రజలందరికీయువతకిప్రజాప్రతినిధులకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన చింతపల్లి వెంకటయ్య గౌడ్. ఈహోలీసంబరాలలోబచ్చమోని మల్లేష్ యాదవ్. సముద్రాల వెంకటేశు .బూరెల సాయి. నరసింహ నరేష్. శేఖర్. శివ యాదవ్. రెడ్డేమోని శీను యాదవ్. ప్రదీప్. ఎండి జాఫర్ శ్రీకాంత. తిరుపతి యాదవ్. సాయి యాదవ్. చింటూ యాదవ్. పులి శివ.. కుమార్. వీరందరూ కలిసి హోలీ సంబరాలు చాలా ఘనంగా జరుపుకోవడం జరిగింది.

## మాదిగలకు న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత గుండా థామస్ మాదిగ



**–జిల్లా కలెక్టరేట్ ముందు 5వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు...**

**వేములవాడ మార్చి 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ మాట్లాడుతూ జెడ్పీటీసీ స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలే అని అనేక సభల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేయడాన్ని తన నైతిక బాధ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మాదిగల వల్ల రేవంత్ రెడ్డికి లాభం జరిగిందే తప్ప ఆయన వల్ల మాదిగలకు ఒరిగిందేమీ లేదన్నారు. అయితే ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. అనంతరం ఆవునూరి ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురాకముందే గ్రూపు -1, గ్రూప్ -2, గ్రూప్ -3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మొదలగు పరీక్షల ఫలితాలు విడుదల చేసి మరొకసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందన్నారు. మాదిగలకు మాటలు చెప్పి మాలలకు ఉద్యోగాలు దోచిపెడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాదిగలు దీక్షలు చేస్తుంటే, ఆ దీక్షలను అడ్డుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా పాలన అంటే అక్రమ అరెస్టులు, నియంతృత్వ విధానాలు అమలు చేయడమేనా అని ప్రశ్నించారు..? ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ జరగాల్సిందే అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునురి ప్రభాకర్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్, సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు బడుగు లింగన్న, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు పావనపల్లి బాలయ్య, చిట్యాల మధు, సామాల ప్రతాప్, మల్యాల శంకర్, ఎం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చిరుకానుక



**(బూర్గంపాడు /మనవార్త,14 మార్చి, 25)** మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన నాగూర్ ఘని ( హోటల్ హనీఫ్ ) పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల ప్రతిభను గుర్తించి రంజాన్ పండుగ సందర్భంగా కార్మికులకు చిరు కానుకగా దుస్తులను పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని ఉదయం 6 గంటలకే విధులు నిర్వహిస్తూ గ్రామపంచాయతీ ని శుభ్రపరచుటలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అత్యంతకీలకమని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్ , కటోర భక్తిశ్రద్ధలతో దీక్ష చేస్తూ రోజుకు 14 గంటల ఉపవాసం ఉంటూ దాదాపు 30 రోజులు పండుగను జరుపుకునే ముస్లిం సోదరులకు అల్లా మంచి ఆయురారోగ్యాలను ఇవ్వాలని కోరారు. రంజాన్ పవిత్రతను తెలిపారు మనసును, శరీరాన్ని అదుపు చేస్తూ దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు మంచి జరగాలని అన్నారు.

## గ్రూప్3లో 113వ ర్యాంక్ సాధించిన నిఖిల్ రెడ్డి...



**ఇల్లంతకుంట మార్చి 14 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కరెద నిఖిల్ రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్ 2ఫలితాల్లో 256వ ర్యాంక్,గ్రూప్ 3ఫలితాల్లో 113వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డికి గ్రామస్తులు,బంధువులు అభినందనలు తెలిపారు.

## దీక్ష విరమించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఇల్లంతకుంట మార్చి 14 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదం పొంది అమలులోకి వచ్చేంత వరకు ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకుఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెండవ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం కోసం ఈ నెల 17న జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెడతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యం లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షల్లోఉద్యమ కార్యక్రమాల్లో మాదిగ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతూ ఎస్సీ వర్గీకరణ తుది దశకు చేరిన నేపథ్యంలో పార్టీలకు అతీతంగా మాదిగ బిడ్డలందరు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు. మాజీ ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ఎండి సాదుల్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలీం సంఘీభావం తెలిపి వారి చేతుల మీదుగా రెండవ రోజు దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు తడ్కపెల్లి భూమయ్య మాదిగ,సీనియర్ నాయకులు రాగటి దేవదాసు మాదిగ,జేరిపోతుల రవి మాదిగ,అంతగిరి రాజు మాదిగ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కలిసిన బీజేపీ నాయకులు...



**ఇల్లంతకుంట మర్చి 14 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లో శుక్రవారం ఇల్లంతకుంట బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు శ్రవణ్, గుంటి మహేష్,చిమ్మనిగొట్టు శ్రీనివాస్, వజ్జపల్లి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జిపై ఎస్సై వినీత రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**వేములవాడ మార్చి 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** మద్యం సేవించి వాహనాలు నడపరాదని వేములవాడ పట్టణ ప్రొహిబిషనరీ ఎస్సై వినీత రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున తిప్పాపూర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ పోలీసు సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. రోడ్డుపై వచ్చిపోయే వాహనాల డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అలా చేస్తే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామన్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయిన, వాహన అనుమతి పత్రాలు లేకపోయినా, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుష్పగిరి పీఠంలో శ్రీ గురు చరిత్ర గ్రంథ ఆవిష్కరణ



**వేములవాడ మార్చి 14 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
ఆధ్యాత్మికవేత్త ఈశ్వరగారి నరహరి శర్మ రచించిన శ్రీ గురుచరిత్ర సంక్షిప్తగ్రంధాన్ని పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యానందభారతి స్వామి హైదరాబాదు లోని పుష్పగిరి పీఠంలో శుక్రవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామివారు అనుగ్రభాషణం చేస్తూ దైవాన్ని ఏ రూపంలోనైనా ఏకాగ్రతతో పూజించ వచ్చని త్రిమూర్తి స్వరూపమైన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి గురుచరిత్ర పారాయణం చేసి తరించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.గ్రంథ రచయిత ఈశ్వరగారి నరహరి శర్మ మాట్లాడుతూ దత్త సాంప్రదాయాన్ని దేశమందుట వ్యాపింప చేయడానికి శ్రీ దత్తకోటి నామలికిత గ్రంథాలను మరియు శ్రీ గురు చరిత్రను భక్తులకు ఉచితంగానే పంపిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పుష్పగిరి సంస్థానం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పానుగంటి చంద్రమౌళి మరియు దత్త ఉపాసకులు నూకల ప్రభాకర్ శర్మ ప్రసంగించారు. ఈ పుస్తక ప్రచురణ కార్యక్రమంలో కూర చిదంబరం, అష్టకాల రామ్మోహన్, ఈశ్వరగారి రమణ, డా.భవాని శ్రీమణి, శుభచరణ్, కనకాచారి, శ్రీపాద శర్మ, బి.కరుణ బృందా తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ టెంపుల్ లో ఘనంగా హెూలీ వేడుకలు...



**వేములవాడ మార్చి 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మిక సేవా సంస్థ ఇస్కాన్ టెంపుల్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న అరవల్లి ఇస్కాన్ టెంపుల్ ప్రాంగణ ప్రాంతంలో ఘనంగా హెూలీ వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలలో భాగంగా కలియుగ అవతారమైన శ్రీ చైతన్య మహాప్రభు యొక్క ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు ఇన్చార్జి ఘన శ్యామ్ ప్రభూ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా కృష్ణునినామస్మరణతో భక్తిశ్రద్ధలతోభక్తులుహెూలీవేడుకలునిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కృష్ణుని భక్తులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## వాజేడు మండల వ్యాప్తంగా ఘనంగా హెూళీ సంబురాలు



**వాజేడు మార్చి 14 మనవార్త**
వాజేడు మండల వ్యాప్తంగా ఘనంగా హెూళీ సంబురాలు జరుపున్నారు. హెూళీ పండుగ పురస్కరించుకొని హెూళీ వేడుకలు మండల వ్యాప్తంగా ఉదయం నుండి చిన్నారులు,మహిళలు, యువకులు, విద్యార్థులు దుకాణంలో రంగులు కొనుగోలు చేసి ఒకరి కొకరు రంగులు పూసుకుంటూ సంతోషంగా,ఆనందంగా హెూళీ పండుగ జరుపుకున్నారు. ప్రజలందరి జీవితాలలో సంతోషాపు వెలుగులు నింపాలని ఆకాంక్షంచారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు..



**ఇల్లంతకుంట మార్చి 14 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన కేతిరెడ్డి నవీన్ రెడ్డి ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ మనమంతా ఒకటే హిందూ ముస్లిం అన్నదమ్ముల కలసి మెలసి ఉండాలి ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి రఫిక్,శాన్,యూసుఫ్,అబ్దుల్లా,మసూద్తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పట్టణ సీఐకి ఫిర్యాదు




**-ముఖ్యమంత్రి ని కించపరిచే విధంగా మాట్లాడితే ఊరుకునేది లేదు...**
**-యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్...**

**జమ్మికుం,మర్చి 14(మనవార్త)**
జమ్మికుంట పట్టణంలో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పట్టణ సీఐకి ఫిర్యాదు. గురువారం రోజున ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ రావు మరియు బి ఆర్ ఎస్ వి నాయకులు కొంత మంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దుర్భాషలాడుతూ, ముఖ్యమంత్రి ని కించపరిచే విధంగా మాట్లాడిందుకు వారిపై తగు చర్యలని తీసుకోవాలని జమ్మికుంట పట్టణ సీఐ కి పిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్,యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ జమ్మికుంట టౌన్ అధ్యక్షులు బిసాడి వంశీ కృష్ణ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వేములవాడ పట్టణంలో అక్షయ లాడ్జిలో వ్యభిచారం నడిపిస్తున్న వ్యక్తితో పాటు లాడ్జి యజమానిపై కేసు నమోదు



**-లాడ్జి,హెూటల్స్ కేంద్రగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు...**
**-వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్...**

**వేములవాడ మార్చి 14 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.వేములవాడ పట్టణ కేంద్రంలో అక్షయ లాడ్జి నందు వేములవాడ పట్టణానికి చెందిన మల్లె రత్నయ్య పెద్ద అంకయ్య, అనే వ్యక్తి అక్షయ లాడ్జి ఓనర్ శీలం విజయ్ కుమార్ యాదవ్ తో కలసి అక్షయ లాడ్జిలో హైదరాబాద్ నుండి అమ్మాయిలను తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు అక్షయ లాడ్జి పై తనిఖీ లు చేపట్టి ఒక విటుడు, ఒక అమ్మాయిని మరియు మల్లె రత్నయ్య,శీలం విజయ్ కుమార్ యాదవ్ లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి శుక్రవారం రోజున మల్లె రత్నయ్యను రిమాండ్ కి తరలించడం జరిగిందని వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.హెూటల్స్, లాడ్జి లలో అసాంఘిక కార్యాలపాలకు పాల్పడితే కటిన చర్యలు తప్పవని,హెూటల్స్, లాడ్జిలలో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డులు, ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండ తీసుకోవాలని,లాడ్జిలో సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని,ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని సూచించారు.

## మెగా జాబ్ మేళా 50 కంపెనీలు 5,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలకు కల్పన




**మార్చ్ 14. మన వార్త ప్రతినిధి**
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళానిర్వహించనునట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ మార్చి 25న పట్టణంలోని కేసీఆర్ ఫంక్షన్ హాలులో మెగా జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు ఇందులో 50 కంపెనీలు పాల్గొంటాయని 5000 మంది వరకు నిరుద్యోగులు ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. 18 వయస్సు నిండి శారీరక దృఢత్వంతో 60 సంవత్సరాల పైబడిన వయస్సు గలవారు కూడా జాబ్ మేళాను వినియోగించుకోవచ్చని సూచించారు. వారి చదువును బట్టి వివిధ రంగాలలో ఉద్యోగం పొందవచ్చునని, చదువుకున్నవారు చదువురాని వారు కూడా వారి వారి అర్హతను బట్టి ఉద్యోగం పొందవచ్చుననిఅన్నారు.నిరుద్యోగులుఈసదవకాశాన్నివినియోగించుకోవాలని కోరారు.అనంతరం జాబ్ మేళా పోస్టర్ ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో న్యాయవాదుల హెూలీ సంబరాలు



**-బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో వేడుకలు...**

**వేములవాడ మర్చి 14 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
రంగుల కేళి హెూలీ ని వేములవాడ కోర్టు ఆవరణలో న్యాయవాదులంతా శుక్రవారం రంగుల రంగుల కలర్లను చల్లుకుంటూ ఘనంగా జరుపుకోవడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ హెూలీ కేవలం రంగుల పండుగ మాత్రమే కాదని, ఇది భారతీయ సంస్కృతిలో ఐక్యత, ఆనందాన్ని పెంచే పండుగ అని అన్నారు. హెూలీ వేడుకల్లో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి.సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గోగికార్ శ్రీనివాస్, గుండ రవి, కటకం జనార్ధన్, పిల్లి మధు,రేగుల రాజ్ కుమార్, సాగరం శ్రీధర్, గుజ్జే మనోహర్, భీమా మహేష్ బాబు,హరికృష్ణ, నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

## చిన్న కోమటిపల్లిలో చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి..



**ఇల్లంతకుంట, మర్చి 14(మనవార్త)**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో భాగంగా కొత్తపల్లి గ్రామము జమ్మికుంట మండలానికి చెందిన మ్యాదరి అనుదీప్ తండ్రి భూమయ్య, జమ్మికుంట కేరళ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. హెూలీ సందర్భంగా చిన్న కోమటిపల్లికి వెళ్లి మిత్రులని కలిసి తిరిగి కొత్తపల్లికి వస్తుండగా చిన్న కోమటిపల్లి శివారులో చెరువు కట్టమీద బండి అదుపుతప్పి చెట్టుకు గుద్దుకొనగా అతడు అక్కడికక్కడే మృతి చెందినాడు.అనుదీప్ తండ్రి భూమయ్య పిర్యాదు మేరకు ఇల్లందకుంట ఎస్ ఐ రాజకుమార్ దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## గజ్వేల్ లో ఘనంగా నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు



**గజ్వేల్ మార్చు 14(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ లో నియోజకవర్గం ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి ముద్దుబిడ్డ ప్రజాసేవకులు ప్రముఖ నాయకులు ఇకముందు మరెన్నో జన్మదినోత్సవాలు నిర్వహించుకోవాలని భగవంతుణ్ణి వేడుకుంటున్నామని నీలం మధు ముదిరాజ్ కు ప్రభుత్వంలో ఉన్నత మైన పదవిని ఇస్తూ గౌరవం ఇవ్వాలని కోరుకుంటున్నాం అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆదర్శ మహిళా అవార్డు అందుకున్న కొన్నే జయమ్మ ముదిరాజ్ ను ప్రముఖులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముదిరాజ్ నాయకులుఉమ్మడి మెదక్ జిల్లా ప్రధానకార్యదర్శి తలారి బిక్షపతి,గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్ అధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్,వర్గల్ అధ్యక్షుడు శ్రీరాం నర్సింలు, జగదేవపూర్ అధ్యక్షుడు రాగుల రాజు , మహిళ అధ్యక్షులు కొన్నే జయమ్మ, యువజన అధ్యక్షులు హేమ సురేష్, సీనియర్ నాయకులు ఆగ్రారం వెంకటయ్య, ఈమంపూర్ వెంకటయ్య,మర్కుక్ అధ్యక్షుడు లింగ సత్యనారాయణ,వంటిమామిడి మాజీ డైరెక్టర్ నిమ్మకాయల గణేష్, శేఖర్,నవీన్,నర్సింలు, వర్ధరాజపూర్ మధు, నెంటూర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్న జమ్మికుంట ప్రజలు




**-ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించిన పోలీస్ శాఖ...**

**జమ్మికుంట, మర్చి 14(మనవార్త)**

జమ్మికుంటలో ఆనందోత్సాహాల మధ్య ప్రజలు అంగరంగ వైభవంగా హోలీ పండుగను చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలందరూ అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు . జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రతి వీధి వీధి రంగుల మాయంతో ఆనందోత్సాహాల మధ్య విరాజిల్లుతూ కనిపించింది .హోలీ పండుగ సందర్భంగా పోలీస్ శాఖ వారు 24 గంటల ముందే మద్యం దుకాణాలకు హెచ్చరికలు జారీ చేసి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు .హోలీ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పండుగలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జమ్మికుంట పట్టణంలోని వివిధ రంగాలకు వారు ఆనంద ఉత్సవాల మధ్య హోలీ పండుగ జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ఆలింగణం చేసుకున్నారు .



## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు



**జమ్మికుంట, మర్చి 14(మనవార్త)**

జమ్మికుంటలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు చౌడమల యోహన్ ,ఎ బూసి సంపత్ ఆధ్వర్యంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రెస్ క్లబ్ లో స్థానిక విలేకరులందరూ కలిసి హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కులమత తారతమ్యం లేకుండా ఆనందోత్సాహాల మధ్య హోలీ పండుగ నిర్వహించుకోవడం ఆనందదాయకమని ,హోలీ పండుగ రోజు ప్రజలు రసాయనిక రంగులను వాడకుండా ప్రకృతి రంగులను వాడి ఆనందంగా హోలీ పండుగ జరుపుకోవడం ఆనందదాయకమని ,ప్రతి ఒక్కరు సుఖ: సంతోషాలతో తమ జీవితాలను రంగుల మాయంగా ఉంచుకొని ముందుకు వెళ్లాలని ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పుష్ప-2 ది రూల్ 100 డేస్..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 గతేడాది డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకొచ్చింది. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేసింది.ఏకంగా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లతో ఇండియన్ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డ్ సృష్టించింది. అమిర్ ఖాన్ దంగల్ తర్వాత (రూ. 2,070 కోట్లు) ఇండియాలోనే రెండో స్థానంలో నిలిచింది. అంతేకాకుండా ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్, బాహుబలి లాంటి సినిమాల రికార్డులను తుడిచిపెట్టేసింది.అయితే ఈ సినిమా విడుదలై నేటికి 100 రోజులు పూర్తి చేసుకుంది. దీంతో మేకర్స్ స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. ఇండియన్ సినిమా ఇండస్ట్రీ పుష్ప 2 ది రూల్.. 100 డేస్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు. బాక్సాఫీస్ వద్ద రికార్డ్ బద్దలు కొడుతూ.. భారతీయ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది అంటూ ట్విటర్‌లో పోస్ట్ చేశారు.

## సమస్యల పరిష్కారానికై అలుపే ఎరగని నిరంతర సామాజిక కార్యకర్త మహమ్మద్ హాలీం



**-సమస్యల పరిష్కారాన్ని కృషి చేసిన నాకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి..**

**జమ్మికుంట,మార్చి14(మనవార్త)**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో సామాజిక కార్యకర్త మహమ్మద్ హాలీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ప్రజల సమస్యల పరిష్కారానికై పోరాడుతున్నామని, ఈ మా ప్రయాణంలో ప్రజల సమస్యలు కొంతవరకు పరిష్కరించామని అన్నారు. భగవత్ గీతోపన్యాస కళాకారుడు, సామాజిక సేవ పేరుతో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా నామినేషన్ కోసం 12 సంవత్సరాల కాలంలో అనినీతిపై పోరాటంలో విజయం సాధించాను అన్నారు. జె. అరుణ్ కుమార్ ప్రభుత్వ వసతికి జాయింట్ సెక్రటరీ జారీ చేసిన 2025 సంవత్సరంలో మెమో నంబర్ 1647/ పి ఏ జి బి/2025-1 ద్వారా చర్య తీసుకోవడానికి గవర్నర్ సచివాలయం రాజ్ భనన్ హైదరాబాద్ మరియు సాధారణ పరిపాలన (ఎన్నికల) విభాగం, తెలంగాణ సెక్రటేరియటకు పంపబడింది అన్నారు.బిఆర్ఎస్  రాజకీయ అవినీతి నిర్మూలన కోసం శాసన మండలిలో 2025 లో కంపోజ్డ్ డాక్యుమెంట్ గురించి వాయిస్ ని వ్యక్తీకరించడం ద్వారా గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీ నామినేషన్ జాప్యాన్ని నిరోధించడానికి తగిన ఉత్తర్వులు జారీ చేయాలని అభ్యర్థిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ముందు ఆర్టిఐ చట్టం ప్రకారం దరఖాస్తుపై సమర్పించాల్సిన రాజ్యాంగ తప్పనిసరి అత్యవసర ఆవశ్యకత కారణంగా ఈ పిటిషన్తో సహా చర్య తీసుకున్న సమాచారం. చట్టం యొక్క సమర్థత యొక్క ప్రయోజనం కోసం అవినీతిని తగ్గించడానికి ఒక ఆయుధంగా ఉపయోగపడుతుంది అన్నారు.01-01-2025 తేదీ నాటి మరో ప్రాతినిథ్యం, గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీ గా నామినేట్ చేసే హక్కును భారత రాజ్యాంగం ద్వారా రక్షించబడుతుందని కోరింది అన్నారు. గవర్నర్ రాజ్యాంగ విధిని బట్టి గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా నామినేట్ చేయడానికి ఆర్టికల్ 171 (5) ప్రకారం అధికారం ఇస్తుంది అన్నారు. గవర్నర్ సెక్రటరీ నుండి లెటర్ నంబర్ 1257/ టీవీఎస్/2023, తేదీ: 28.11.2023తో పాటు సి ఎస్ పి ద్వారా స్వీకరించబడిన ఎన్ క్లోజర్ ల ద్వారా గవర్నర్ దే తుది నిర్ణయం అన్నారు. 2021, 2024 ల్లో అందించబడిన సమాచారం యూ ఓ యొక్క అధికారానికి సంబంధించిన చర్య తీసుకోవలసిన సమాచారం అవసరం అన్నారు. ఆర్టీఐ చట్టం ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న దరఖాస్తుదారులకు ఉచితంగా నోట్ నంబర్ 8417/జనరల్/ఎల్.సి/2023 తేదీ:-14-12-2023లో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా నామినేట్ చేయడానికి భగవత్ గీతోపన్యాస కళాకరుడు, ముస్లిం అభ్యర్థి మరియు సామాజిక కార్యకర్త అయినందున భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం నిర్ధారిత అర్హతలు విధివిధానాలకు అనుగుణంగా ఆర్.టి.ఐ చట్టం, 2005లోని యు/స్ 2(%ట) ఒ% 8(1) దరఖాస్తు తిరస్కరించబడింది అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తహశీల్దార్ జారీ చేసిన 2017 నాటి రికార్డు నంబర్ సి/22185/2015 గుర్తింపు కార్డు,ఓ సి సి: 1989 నుండి 2014 వరకు అవినీతికి వ్యతిరేకంగా న్యాయవాది స్వాతంత్ర్య పరిరక్షణ సమరయోధుడిగా సుమారు 25 సంవత్సరాల పాటు ప్రతిఫలం ఆశించకుండా పలు కేసులను విజయవంతం చేయడం కోసం ఎస్ ఎస్ ఎస్ పి ఎస్, 1980 కింద స్వాతంత్ర్య పోరాటం చేసిన తనకు  పింఛను మంజూరు చేయడం అవసరం అన్నారు.ఈ పై సమస్యలు పరిష్కరించామని గర్వంగా తెలుపుతున్నామని అన్నారు.ఈ మా ప్రజల సమస్యల పరిష్కారంలో మాకు సహకరించిన అధికారులకు, మిత్రులకు,కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజులలో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## సుగుణాకర్ రావు పై అభిమానం చాటుకున్న నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్



**-గర్శకుర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సుగుణాకర్ రావు ని ఆహ్వానించిన తన వీరాభిమాని వికలాంగుడు ఓదెల నరేష్....**

**వేములవాడ మార్చి 14 ( మన వార్త  ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ సుగుణాకర్ రావు  మీద ప్రేమాభిమానంతో శుక్రవారం రోజున బ్రహ్మోత్సవాల్లో భాగంగా నరేష్ పై  అభిమానంతో గర్శకుర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సుగుణాకర్ రావు ని ఆహ్వానించడం జరిగింది.వారు బ్రహ్మోత్సవాలకు రావడం నాకు చాలా సంతోషంగా ఉంది అంటున్నాడు. వికలాంగుడు ఓదెల నరేష్ నేను సుగుణాకర్ రావు కి బ్రహ్మోత్సవాలకు రావాలని  చెప్పగానే నా మీద ప్రేమాభిమానంతో వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. తదనంతరం వికలాంగుడు ఓదెల నరేష్ శ్రీ స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించడం జరిగింది. తదనంతరం నరేష్ కుటుంబాన్ని సుగుణాకర్ రావు పరామర్శించడం   జరిగింది.సుగుణా కార్ రావు  గ ర్శకుర్తి వెంకటేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే వెంకటేశ్వరుడు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మా కుటుంబం తరపున సుగుణాకర్ రావు ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# వామ్మో..గ్లామర్ గేట్లు ఎత్తేసిన అనన్య..

# దానికోసమేనా..




తెలుగులో యంగ్ హీరో, కమెడియన్ మిస్టర్ మల్లేశం సినిమాలో నటించి టాలీవుడ్ ఇండస్ట్రీకి హీరోయిన్ గా పరిచయమైంది యంగ్ బ్యూటీ అనన్య నాగళ్ళ.వచ్చీరాగానే మంచి క్లాసికల్ హిట్ అందుకున్న ఈ అమ్మడు కెరీర్ ఆరంభంలో అడపాదడపా ఆఫర్లు దక్కించుకుంటూ బాగానే రాణించింది.. కానీ స్టోరీ సెలెక్షన్ సరిగ్గా లేకపోవడం, సినిమాల్లో తన పాత్రలకి ఇంపార్టెన్స్ వంటివి పెద్దగా పట్టించుకోకపోవడంతో వరుస ఫ్లాప్స్ అందుకుంది.. దీంతో అప్పటి నుంచి ఆఫర్లు దక్కించుకోవడానికి బాగానే కష్ట పడుతోంది.ఈ మధ్య అనన్య సోషల్ మీడియాలో బాగానే యాక్టివ్ గా ఉంటోంది.. ఈ క్రమంలో ఫోటో షూట్లు, వీడియోలు షేర్ చేస్తూ ఫ్యాన్స్ కి కునుకు లేకుండా చేస్తోంది. అయితే హోలీ సందర్భంగా నటి అనన్య ఓ ఫోటో షూట్ కార్యక్రమంలో పాల్గొంది. ఇందులో భాగంగా పసుపు రంగు చీరలో ఫొటోలకి ఫోజులిచ్చింది. అంతేకాదు కిలివేజ్ షోతో రెచ్చిపోయింది. ఈ ఫోటోలు తన అధికారిక ఇన్స్టాగ్రామ్ లో షేర్ చెయ్యడంతోపాటూ హోలీ విషెష్ చెప్పడంతో ఫ్యాన్స్ ఒక్కసారిగా అవాక్కయ్యారు.